కీ ఆ చెప్పులు

[కథ]

శ్రీ జి. ఎన్. సూరి

అ ప్పుడే టిఫన్ తీసుకుంటున్నారు. కబుర్లలో పిన్నిస్‌కి ఆదరం చేసేటందుకు క్రింద వేయబడ్డ బెంచీలలో చేరగిలబడి తిరిగి ఒక కప్పు టీ పుచ్చుకొంటున్నాను.

"అరె బాబ్బాయిలూ! మీ ఎదురుగా ఇల్లేదైనా ఉన్నట్రా! అన్నాడు తొలి మూన్.

"ఎందుకు రా గృహస్వామిని? కొనటానికా, ఉంటానికా?" అని అడిగాడు చెట్టియారు.

"మేమే కొంటాంలా! పొగాకులో దోపిడీకి నీమాదిరి చేతకాదన్నా! చేసిన్న ఇటివార్లు ఖాళీ చేయాలనీదిరి త్రీముఖం పంపారు. అందరూ ఈ ఏరుపు."

"మా బజారులో ఒంటిస్థిపు కేడ ఒకటి ఉన్నది ఏమైనా చూస్తారా?" అన్నాడు శాస్త్రిల్లుభాయి.

"ఆ దయ్యాల మేడేనా; పిల్లా మేకఉన్నవాడు వాడికెందుకు అటకడతావు ఆ కొంపను!" అన్నాడు రోడ్డుకోలర్.

"దయ్యాలుగారు నీముఖం. అలాంటివి భూకైదుల్ల విభూతి పెట్టెలో ఉంటవి ఒరే తొండమాన్! నామాటవిని ఆయిల్లు తీసికో. అద్దెకూడ లక్షవచేసి వుంటారు." అన్నాడు పుట్టచేతి పురాణం.

మేజరుటింగన్ టీ కప్పును బల్లమీద పెడుతూ, "శాస్త్రిల్లుభాయ్! అసలు ఆ యింటి సంగతి ఏమిట్రా?" అన్నాడు.

"ఇందులో ఎంతకరకు నిజమో నాకు ప్రత్యక్షంగా పైకి తెలియదుగాని చాలా యేళ్లనుంచి ఆ యింట్లో దయ్యం మేకో ఉన్నదని ప్రతీతి ఉంది. అందరూ దాంట్లో ప్రవేశించటానికి జంకుతారు. ఒకవేళ ఎవరయినా వచ్చినా ఒకటి రెండునెలలో ఖాళీచేయవలసిందే."

"అందులో కాపరం ఉన్నవాళ్లను అడిగి అడిగి మాడలేదూ?"

"మావా డొకడు కోర్టులో పనిచేస్తూ ఆయింట్లో ఒకనెలరోజు లున్నాడు. వాడు, వాడి భార్య, యెనిమిదినెలల పిల్లవాడు - కుటుంబమంతా ఇది. ఒకనాటిరాత్రి పిల్లవాడిని ఉయ్యాలలో పడుకోబెట్టి భార్యా భర్తలు భోజనంచేస్తున్నారుట. ఇంతలో కుర్రవాడు నిద్రలేచి ఏడవటం మొదలు పెట్టాడు. వంటింటిలోనుంచి ఆవిడ 'ఇదిగో వస్తున్నారా నాయనా, ఏడవకు!' అని త్వరగా భోజనంచేసి చెయ్యికడుచుకొంటూ సావిట్లోకివచ్చింది అప్పటికి పిల్లవాడు యేడుపుమానాడు. ఎటో చూస్తూ, ఎవరో ఆడిస్తున్నట్లు, ఆగి ఆగి నవ్వుతున్నాడుట పైగా ఆశ్చర్యం యేమిటంటే ఆవుయ్యాల మంచి ఊపుతో ఊగుతున్నదిట. భార్యా భర్తలు గాలికి ఊగుతున్న దనుకున్నారు రాత్రింతల అప్పుడప్పుడు పిల్లవాడు యేడుస్తుంటే ప్రక్కన బల్లమీదపెట్టిన పాలసీసా, తల్లిలేచి చూచేదాకా కుర్రవాడి చేతిలో ఉండేదట. దానిమీదవాళ్లకు గాభరావేసి ఆనెలకొగానే ఇల్లుమారారు."

"ఇందుకు మూలకారణం యేమంటారు?"

"ఆయింట్లో కొన్నియేళ్లక్రితం ఒక సంసారం ఉండేదిట. ఆగృహిణికి శక లేక పిల్లవాడు పుట్టాడుట. ఆడుతూఆడుతూ పెరిగేకుర్రవాడు కాస్తా, సెరిబ్రల్ మలేరియా వచ్చి మూడురోజులలో చెల్లుకున్నాడుట. ఆరోజునే పిల్లవాడికిలి గొంతుకు ఉరివేసుకొని వాడి వెంట వెళ్లిందిట. తరువాత ఆమె దయ్యమై ఆయింట్లోనే ఉంటున్నదని చుట్టుపక్కలవాళ్లు చెప్పుకొంటారు." అని ముగించాడు శాస్త్రిల్లుభాయి.

"అది నిజమే కావచ్చునా. కేవలం కల్పితం అంటానికి వీలులేదు." అన్నాడు టింగన్.

"గొప్ప డాక్టరివై ఉండి నీవు కూడ ఇటువంటి నమ్మకాలన్నయిరా?" అని అందుకున్నాడు చెట్టియారు.

"చాలాకాలంవరకు నేనూ నమ్మేవాడిని కాదు. కాని స్వయంగా ఒకవిషయాన్ని చూసినప్పటినుంచి మార్చుకోవలసివచ్చింది."

డాక్టర్ టింగన్ (మా అసలుపేర్లు ఇవి కావులేం!) కబుర్లు చెప్పటంలో అసమానమైన ప్రజ్ఞకలవాడు. మందులకంటె వాడి మాటలే రోగానను కుదుర్చుతవని మేము ఏడిపిస్తూఉంటాం. కథా ప్రారంభం చెయ్యమన్నట్లు మాకుర్చీలను వాడిచుట్టూ లాగుకొన్నాం. చెట్టియారు స్పెన్సరుచుట్ట ముట్టించాడు. తొండమాన్ కిళ్లీ బుగ్గన పెట్టాడు, శాస్త్రిల్లుభాయి పొడుంచిటికె ఊదివేశాడు. టింగన్ సిగరెట్టు వెలిగించి గాథ ప్రారంభించాడు.

"నేను ప్రాక్టీసు పెట్టిన మొదటిరోజులవి. చిన్నప్పటినుంచి మొండిధైర్యం నాకు ఎక్కువ. పిచ్చనమ్మకాలు, శకునసంకేతాలు, అలాంటి వేమీ ఎరుగను. మెడికల్ కాలేజీలో చదివేప్పుడు డిసెక్షన్ హాలులోకి జంకు కొంకు లేకుండా వెళ్లేవాడిని. శవాలను ఉంచే గదిలోకి రాత్రిపూట పందెంకోసం ఒక్కణ్ణి వెళ్లివచ్చాను. ఇంత డబ్బాగొట్టటం ఎందుకంటే నేనిక చెప్పబోయేవిషయాన్ని భ్రాంతి అని మీరెవ్వరూ అనుకోకుండా ఉండేందుకు

"కాలేజీలో నాకు రంగారావనే స్నేహితుడుండేవాడు. రామనగరుకు మూడు మైళ్లలో ఉన్న మంగళాపురం వాడి ఊరు వాళ్ల నాయన ఆవూరి కరణం. వాడిప్పుడు మద్రాసులో ప్రాక్టీసుచేస్తున్నాడు. ఇప్పటికీ వారాని కొకసారి ఒకరికొకరు వ్రాసుకుంటునేఉంటాం.

"ఒకరోజున నాకిదిగ్గరవుంచి రంగు కవరొకటి వచ్చింది. అందులో ఒక పుస్తకపేజీ, దానితోబాటు ఉత్తరం ఉన్నవి ఆ ఉత్తరంలో ఉన్న విషయం ఇది: ఆ నెల పదినాడు పరలోకానికి వాళ్ల పెళ్లెలు వార్షికి నారి స్వగ్రామంలో పెళ్లిచేస్తున్నారని, నేను తప్పక రావలసిందనీ, మెయిలులో బయలుదరితే తెల్లవారేసరికి రామనగరంలో దిగి పెండ్లిబండిలో రావచ్చునని, రాత్రికి వచ్చే ఎక్స్‌ప్రెస్‌లో వస్తే ఇబ్బంది పడతానని, ఏర్పాటు వంక చెప్పకూడదనీ-రావలసిందనీ-యే మేమో వ్రాశాడు.

"అప్పటికి పెళ్లి ఇంకా ఆరురోజులున్నది. కాని, దురదృష్టవశాత్తూ ఆక్రిందటి రోజునే ప్రమాదస్థితిలో ఉన్న టైఫాయిడ్ కేసు ఒకటి నాకు ఒప్పగించారు సన్నిపాతం జమయించి వున్నది. ఆపని చేసి ప్రాక్టీసుకు కొత్త; అందులో ఇలువంటి కేసు. ఇక చేసేదేమీ లేక ఈ కారణంవల్ల పెండ్లికి బహుశా రానని రంగారావుకు తెలియచేశాను.

"మరుసటిరోజున పేషంటుకు ఉన్నవి చాలాట్లు న్యుమోనియాకూడా వచ్చి, ఊపిరితిత్తులు చెడినట్లు కనబడ్డవి. జిల్లాసర్జన్ తీ కొచ్చి మాపించి చేయగలిగినదంతా చేశాను. లాభం లేకపోయింది చివరకు పదిహేనోతారీకు సాయంత్రం చెయ్యిజాటిపోయినాడు"

కేసు ఇలా కావటంవల్ల చాలా నిరుత్సాహపడ్డాను. పిచ్చపట్టినట్లు బాధ అనుభవించాను. ఆస్థకు రంగారావింట్లో పెళ్లి సంగతి జ్ఞాపకానికి వచ్చింది. లగ్నం మర్నాడు రాత్రి ఎనిమిదిగంటలకు. ప్రొద్దున ఎక్స్‌ప్రెస్సుకు బయలుదేరితే వీలుమీదినుంచి శీఘ్రంగా అందుకోగలను. రంగారావు సంతోషిస్తాడు. వాళ్ళూ కొంచెం మార్చుగా ఉంటుందని వెళ్లటానికి నిశ్చయించుకొన్నాను.

మరుసటిరోజున ప్రొద్దున పదిగంటకు రైలు ఎక్కాను. పుస్తకాలతోనూ, బాధాఖానీతోనూ ప్రయాణం కులాసాగానే వెళ్లిపోయింది. కొద్దిగా లేటు కావటాన రైలు రామనగరం చేరేప్పటికి రాత్రి తొమ్మిదింటి అయింది. స్టేషనులోని హోటలుకు వెళ్లి భోజనం ఉన్నదా అని అడిగాను. అంతా ఖాళీఅయింది. పూరీ కాఫీగ్రాం ఇమ్మన్నాడు. వాటిని నాలుగు తిచ్చుకొని కాఫీ దగ్గరపెట్టుకొని బల్లమీద కూచ్చుని తింటున్నాను. ప్లాటుఫారంమీద తిరుగుతుండే నాటకుకక్క ఒకటి నాకెదురుగా తోకాడిస్తూ నిలబడ్డది. రెండుమూడుసార్లు పూరీముక్కను తుంచి దానికి వేశాను. కాఫీ పూర్తి చేసి స్టేషను బయటికివచ్చాను. కుక్కకూడ నాతోనే వచ్చింది. అక్కడ పెళ్లివారితాలూకు బండులేవు పరిగడాబాడీ బట్లుకూడ లేవు. ఒక్కపరుపుల గుడ్డి పుబండిమాత్రం అక్కడ నిలచి ఉన్నది బండివాడు గడ్డిని బండిలో వేస్తున్నాడు.

"ఓ బండిఅబ్బాయ్! మంగళాపురానికి బండికడతావా" అని అడిగాను. "ఇదిగా బాడుగకవచ్చే బండికాదు డీ, మా భామనుకు రెలుకు పంపించి మావూరు లక్ష్మీపురానికి పోతున్నా" నన్నాడు. "మంగళాపురం మీదుగామైల్లుకూడా లేదు. ఒక్క అరగంటలో తిరిగి రావచ్చు ఒక రూపాయి బ్యుంలం ఇస్తాను రమ్మన్నా"ను. ఆ బండివాడు నాపైపు పస్తాయించి చూసి మీకు దోవ తెలుసునా, నే నెప్పుడూ పోలేదు"న్నాడు. ఆకాలవగట్టునే పోనియ్యమని చేతిలో ఉన్న చిన్నసోలు నూటకీసు, దండుచుట్ట బండిలో పెట్టి ఎక్కికూర్చున్నాను.

బండి బయలుదేరింది బండిచెంట, జాగ్రత్తగా పరిచయమైన కుక్క బయలుదేరింది కాలకట్టమీదగా వున్న గోడ్డుమీద పోతున్నాను. చక్కని కదంతో, గజ్జెల మోతతో గుర్రం నడుస్తున్నది. కొంతదూరం వచ్చి తిరిగాతుం దినుకున్నామనాని, కుక్కమాత్రం బండిని వదలకుండా వెంట వస్తున్నది.

అవి వెన్నెలరోజులు. చల్లని నీళ్లవిరాగుగా పైరుగాలి లోలుతున్నది. గోడ్డుకు రెండు వైపులా మఱ్ఱి చెట్లు, నేరేడుచెట్లు దట్టంగా పెరిగి పందిరివేసినట్లున్నది. కొమ్మలసందులలోనుంచి తొంగిచూస్తున్న వెన్నెల వింత వింత నీడలను చిత్రిస్తున్నది. సిగరెట్లు కాలుస్తూ, నాలుకచేరడగా వస్తగెస్తున్న కుక్కను చూస్తూ, ఎన్నాళ్లకు తిరిగి ఈ వైపున ప్రయాణం చేస్తున్నా అని ఆలోచిస్తూ కూర్చున్నాను.

"దాదాపు రెండుమైళ్లు ఈవిధంగా పోయివుంటాము. ఇంతలో వేగంగా పోతున్న బండి పాత్తుగా ఆగింది. త్రుళ్లిపడి యేమిటని అరచాను. గుర్రం వెనక్కు నడవటం మొదలు పెట్టింది. బండివాడు ఎంత బుజ్జగించినా ముందుకు సాగటంలేదు. ఏమి జరిగిందోనని క్రిందికి దిగాను. చూస్తుండగానే గుర్రపువంటి నిండా ముసుగుమటలు పట్టినవి. నోటినుంచి నురుగులు గ్రక్కుతూ ఘనులేస్తున్నది. బండివాడుకూడ క్రిందికి దిగి కళ్లెంపుచ్చుకుని ముందుకు నడిపించటానికి ఎంతో ప్రయత్నించాడు. కొరడా దెబ్బలుకూడ కొట్టాడు. కాని వెనక డెక మానలేదు.

"గుఱ్ఱం అలిసినట్లున్నది. నీవికతిరిగిపో. నేను నడచివెళ్తానన్నాను. నాగుఱ్ఱం అలిసేకొదండీ, ఇరవైమైళు పోయినా నిలవదు; పైగా ఈరోజున నాలుగుమైళ్లకంటె తిరగలేదు. ఆశ్చర్యంగా ఉన్నదన్నాడు. "కూడ దగ్గరకు వచ్చాము, ఫరవాలేదులే, నడచి వెళ్తాను; ఈ డబ్బుతీసికొని మీవూరికిపో ఆలస్యమైతే నీకేదైనా మాటరావచ్చునన్నాను. నాపెట్టె, దండుదించి క్రిందపెట్టాను. 'అలవాటులేక పోవటాన నడవటం లేదండి. కలవుపుచ్చుకుంటానని బండిలోకి ఎక్కి వెనక్కు త్రిప్పాడు. తిప్పే తిప్పటంతోనే బండి వాయువేగంతో రామనగరం వైపుకు వెళ్లిపోయింది.

ఇంతలో అదివరదాకా కొంచెం వెనకబడిన కుక్కవచ్చి నన్ను కలుసుకున్నది. 'నాకు నీవు, నీకు నేనేతోడు; వెళ్లి, పోదాంపద, మంచి తిండి వేయిస్తానని దానికి ఈలగొట్టి, పచ్చీదుగూ దండపెట్టుకొని నడక ప్రారంభించాను. చల్లనివెన్నెల రోడ్డుప్రక్కనే కాలువ, కాలువఅవతల పెద్ద మామిడితోట - అంతా ఆనందంగా ఉన్నది. పొదల్లో కీచురాళ్లు, నీళ్లలో కప్పలు, చెట్లమీద గుడ్లగూబలు అరుస్తున్నవి. నోటిలో సిగరెట్టుపెట్టుకొని, కూనరాగం తీస్తూ హుషారుగా నడుస్తున్నాను.

అవిధంగా కొంచెదూరం పోయేసరికి వంట నడుస్తున్నకుక్క గుండెపగిలేట్లు పెద్దపెట్టున యేడవటం మొదలు పెట్టింది. అట్లా అరుస్తూ నాకాళ్లను చుట్టవేస్తూ అటూ ఇటూ వెళ్లి మాపుచు చూడడం ప్రారంభించింది. ఏరీడనో చూసి భయపడ్డదేమోనని దానివీపు గుద్దుతూ నిలబడ్డాను. గుర్తానికి పట్టినట్లు దీనికికూడ వంటినిండా చమటలు పోసున్నది. ఎంత దుష్టిన్నా నిలవక ఆఖరుకి పెద్దగా మొరుగుతూ మేము వచ్చిన దోవన పరుగెత్తుకు పోయింది.

నాకప్పుడు అంతా ఆశ్చర్యంగా వున్నది. ఏమీ అర్థంగాలేదు. చుట్టుపక్కల ఇటూ అటూ చూచాను. అంతా నిర్మానుష్యం. రాత్రింతల ఒంటరిగా ప్రయాణంచేయటం నాకు అలవాటే. అందువల్ల ఎంతమాత్రం వగుదు చెరుకు కలుగలేదు. నాలో నేను నవ్వుకుని ఇంకొక సిగరెట్టు వెలిగించి నడక సాగించాను. కొంత దూరం సాగేప్పటికి రోడ్డులో ఒక మలుపు వచ్చింది. ఈమలుపు మంగళాపురానికి మూడుఫర్లాంగులుంటుంది ఇది నాకు బాగా గర్తున్నది. అక్కడికి వెళ్లేసరికి దూరాన కాలువ చేవు కనబడుతున్నది.

మలుపు తిరిగాను. దూరాన ఎదురుగా ఒక మనిషి వస్తున్నాడు. జనసంచారం ఎప్పటికి చూచానా అని సంతోషించాను. ఇంతలో నన్ను సమీపించాడు. వయసుకు యాభైయేండ్లవాడుగా కనబడ్డాడు. కత్తిన తెలుపు, చేతిలో కర్ర్ర, నోటిలో చుట్ట, కాళ్లకు కిఱ్ఱు చెప్పులు, అంతా ఒకపొలంచేసే రైతు వలె ఉన్నాడు వాడగ్గరకు రాగానే ఆగి, మర్యాదగా నోటిలోనుంచి చుట్టతీసి వెనకగా దాచి పెడుతూ, "బాబూ, ఏవూరు వెళుతున్నావు నాయనా?" అని అడిగాడు. "మంగళాపురం పోతున్నా"నన్నాను.

"ఎవరింటికయ్యా"?

"కరణంగారి ఇంటికి."

"పార్వతమ్మగారి పెళ్లికా?"

"అవును. నీది ఆవూరేనా?"

"ఔరే, బాబయ్య నేను ఆరి జీతగాణ్ణే లగ్గానికి అందుకొలేదే!"

"రైలు ఆలస్యంగా వచ్చింది. దానికి రోడు బండి సరందాకా వచ్చి గుఱ్ఱం వెనక్కు నడిచింది:"

"అయితే ఆంటీ, దిండు నాచేతి కిర్వండి బాబూ. తమ్మిన్ని ఊరిలోకి అంపి నే తిరిగి రామనగరం పోతా."

"నేను పోగలనులే. అవసరమైన పనిమీద పోతున్నా నేమో నీవు వెళ్లు" అన్నాను.

"గొప్పదేయో తేగులే అయ్యా! పోదాం పద" అని నాచేతిలోని పెట్టె, దిండు అందుకొని నడక ప్రారంభించాడు. నేనూ బయలుదేరాను.

కొంతసేపు మాటాడకుండా నడిచాము. చేరోడుగా వస్తున్నవాడితో ఊరికే నడవటం బాగుండదని "పెండ్లికి చుట్టాలు బాగా వచ్చారా?" అన్నాను.

"చాలమంది వచ్చారండి. అయ్యా, తమరు రంగయ్యబాబుగారి నేమకుడివి గావూ? మూడు నాలుగేళ్లకితం ఈడ నూనీసట్టు గురుతు ఉండే." అని అడిగాడు.

"అవును నన్ని ఒకరోజు ఉండి వెళ్లాను. నిన్ను చూస్తే జ్ఞప్తి నీకేమోలో మరచిపోయినాను"

"వంకయ్య అంటారు బాబూ" అన్నాడు.

ఇతనికి రేవు వచ్చింది. బలకట్టు మీదుగా వెళ్లండి అంటారా కాబోలు) అనాలి ఒడ్డు ఉన్నది. దాటవేసే కళాసి అక్కడ కనబడలేదు.

"బల్లకట్టోడు బువ్వకు పోయినట్టుంటాడు. నే కాలవ దిగి దాన్నిటు తోసుకొస్తా అని వెంకయ్య పెట్టె, దండు క్రింద దింపి, కిఱ్ఱు చెప్పులు కప్పి ఒడ్డుపెట్టె, ధోవతీ పైకి కట్టి కాలవలో దిగాడు. కాలవ అంతా పచ్చగా ఉన్నప్పటికి వాడికి నడుముకంటె పైకి రాలేదు. అలలి ఒడ్డుకు పోయి, పేకునుంచి బల్లకట్టును ఊడతీసి గడకేస్తూ ఈ ఒడ్డుకు తెచ్చాడు. నాసామానుతో ఎక్కాను. వంకయ్య చెప్పినమాట ఇద్దరం మరచాము. బల్లకట్టుకదలింది.

కాలవ దాటగానే బల్లకట్టును వెంకయ్య తిరిగి మేపుకు కట్టాడు. నా పెట్టెను మళ్లీ చేతిలోకి పుచ్చుకొని బయలుదేరాడు. ఊళ్లోకి వచ్చాము. కరణంగారి ఇంట్లో దీపాలు, సందిరి కనబడుతున్నవి. నడుస్తూ వెంకయ్య ఛస్సనగా, "అయ్యగారూ! కట్టమీద కిఱ్ఱు చెప్పులు మరచిపోచ్చాను. నే పోయొత్తాను ఇంట్లోకి పోండి" అన్నాడు. సరేనని నా సామానును నేను తీసికొన్నాను. పోనున్న వెంకయ్యవైపు ఒక్కసారి ఎందుకో మాశాను. ఆశ్చర్యం ఏమిటంటే కాలవలో దిగినా కట్టుకున్న గుడ్డ తడిసిలేదు. చీకటిలో పొరబడ్డానని నెమ్మదిగా మావాడి ఇటికి చేరాను.

అప్పటికి సరీగా పదకొండయింది, అవరణంలో పెండ్లివారు భోజనాలు చేస్తున్నారు. మా రంగారావు తమ్ముడు నన్ను చూసి, రంగన్నయ్యా! మీ నేస్నేహితుడు డాక్టరుగారు వచ్చాడరోయ్!" అని పిలిచాడు. పట్టుపంచె కట్టుకొని, చేతిలో నేతిజారీతో ఎదో మావాడు బయటికొచ్చాడు.

"ఏరోయ్ టింగన్! ఎక్స్‌ప్రెస్‌లో వచ్చావా?" అన్నాడు.

"అవును, ప్రొద్దుటిదాకా బయలు దేరటానికి వీలు గాలేదు" అన్నాను.

"ప్రాక్టీసు అంత జాస్తిగా ఉన్నదన్నమాట. బండి దొరికిందా?"

"సగందాకా దొరికింది. పైగా బల్లకట్టువాడు లేడు. మీ వంకయ్య ధోవలో కనబడి ఉండకపోతే అవస్థపడే వాడిని."

"వెంకయ్య ఎవడురా" అన్నాడు మా రంగారావు.

"ఎవడేమిట్రా నీముఖం! మీ తీకగాడు"

"మాజీతగాళ్లలో వెంకయ్య ఎవడూ లేడే!"

"ముసలివాడురా, చుట్టా, కిఱ్ఱు చెప్పులు వాడూనూ? మన ఇంటిదాకా వచ్చాడు"

"ముసలి వెంక—" రంగారావు ముఖం వెలవెలాపోయింది.

"తరువాత మాట్లాడుకోవచ్చు గానీ, లోపలికి పద. స్నానంచేసి భోజనం చేతాం"- అన్నాడు.

... ...

మర్నాడు ప్రొద్దున కాఫీ తాగుతుండగా రంగారావు సంగతి తా చెప్పాడు. వెంకయ్య వాళ్లఇంట్లో చాల కాలం నుంచి నౌకరుగా ఉండేవాడనీ, దాదాపు అప్పటికి పదినెలలక్రింద కాలవగట్టున రాత్రిపూట వాడి మామూలు కిఱ్ఱు చెప్పులు తెగిపోతే ఉత్తి కాళ్లతో నడుస్తుండగా పాము కరచి చచ్చిపోయినాడనీ బయట పెట్టాడు. అప్పుడు అర్థమయింది. ఆ రాత్రి జరిగిన నాటకం— గుఱ్ఱపు గొడవ, కుక్క యేడుపు, పొడిధోవతి, కిఱ్ఱు చెప్పులు— ఇత్యాదులన్నీ.

... ...

"ఇక కొంపలను చేరుకొంటాం పదండి, పొద్దుపోయింది. నిద్రలో లేచి కేకలు వేశే పుర్లోయ్ చెట్టియార్!" అంటూ—డాక్టరు టింగన్ లేచాడు. మాట్లాడకుండా మేమూ లేచి బయలుదేరాం.

శ్రీ॥ శే॥ చెఱుకువాడ వెంకట్రామయ్యగారు

రాజమహేంద్రవరము, మే 25:

"భారతమణి" పత్రికా సంపాదకులను శ్రీ చెఱుకువాడ వెంకట్రామయ్యగారు నిన్న సాయంకాలము తీవ్రవ్యాధివలన చనిపోయిరని తెలుపుట కెంతయు విచారించుచున్నాము. వీరు 1907 వందేమాతరము ఉద్యమములో పాల్గొనిరి. ది రాజమండ్రి ఎమచూర్సు అను వక నాటకసంఘమును కొంతమంది మిత్రులతో కలసి 1904 లో స్థాపించిరి 1904-1918 వరకు యీ సంఘము పనిచేసెను. ధర్మకార్యములనిమిత్తము, బీదవిద్యార్థుల నిమిత్తము రాజమండ్రి ఎమచూర్సువారు అనేక నాటకములను ప్రదర్శించిరి. శ్రీ వెంకట్రామయ్యగారు శ్రీ॥ శే॥ వడ్డాది సుబ్బారాయుడుగారి సుపుత్రులు. వారు పోవునప్పటికి వీరికి 60 సంవత్సరములున్నవి. సుఖము, దుఃఖము సమానభావముతో అనుభవింపగల్గిన శక్తి శ్రీ వెంకట్రామయ్యగారి కుండెను. వీరి భార్యకు, పిల్లలకు సానుభూతిని తెలియజేయుచున్నాము. గ్వ. వి.

తెలుగు ఉచ్చారణలో అపభ్రంశాలు

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

భాషలో శబ్దము తీపనులాంటిది. శబ్దోచ్చారణ అపభ్రంశమైతే భాష నాశమైపోతుంది.

మనకు రాజకీయదాస్యంతోపాటు భావదాస్యమూ భాషాదాస్యమూకూడా దాపురించినందువల్ల మనదేశగ్రామాలపేర్లూ పట్టణాలపేరూ మనుషులపేరూ కూడా ఇంగ్లీషుప్రభువులు నోటపట్టలేక చేసిన అపభ్రంశపు వగర్పులతోనే మనంకూడా ఉచ్చరిస్తూవున్నాము.

మనదేశంలో వివిధప్రాంతాలభాషలలో ఎన్నితేడాలు వున్నాశబ్దాలఉచ్చారణ మాత్రం స్వతస్సిద్ధంగా వక్రీకృతంగావుండును. కోయతిరగని ఇంగ్లీషువారి ఉచ్చారణ అలాగాక వికృతంగా వుండకతప్పదు. ఈ విధంగా మనం శివనామహిస్తూవున్న అక్షర శతశబ్దాలలో మనకుతీర్థం హిందూదేశపు మాటలే అధ్వాన్నంగావుంటే ఉత్తర హిందుస్తానపు మాటల సంగతి చెప్పాలనా? ఉదాహరణాకి మాడండి:—కాశీపట్నం బెనారసు అయింది; మధురానగరం మథురా అయింది; కాళీఘట్టు కలకత్తా అయింది; రాజమహేంద్రవరం రాజమండ్రీ అయింది; కోయిలను క్విలాను అయింది. ఇంకా ఇలాగే వక్కాని మాటలన్నీ అసహ్యంగా మారిపోయినాయి. మనసంభాషణలోనూ పత్రికలలోనూ వాడే వికృతపు ఉచ్చారణలను చూసి ఉత్తరహిందుస్తానపు ప్రజలూ అక్కడికివెళ్లివచ్చిన మనవారూకూడానవ్వుతున్నారు. హిందీమాటలు ఇలాగ అపభ్రంశాలై భాషపాడై పోయావుం టేహిందీప్రచారసభవారూ హిందీభాషాభిమానులూ చూస్తూ వూరుకుంటున్నారు.

ఇప్పటికైనా హిందీప్రచారసభవారు ఈ సంస్కరణకు పూనుకోకపోతే హిందీభాష అధ్వాన్నం అయిపోతుంది ఈప్రచారం తెలుగుపత్రికలద్వారా జరగాలి. లేకపోతే జనసామాన్యానికి వ్యాపించదు.

ఢిల్లీలో అఖిలభారత హరిజనసేవా సంఘ కార్యదర్శి శ్రీ తక్కర్ బాపాగారి దగ్గరవుంటూవున్న శ్రీయుత ఘట్టంరాజు లక్ష్మణరావుగారు ఈమధ్య జెజవాడవచ్చి నప్పుడు ఈవిషయాన్ని గురించి నాతో మాట్లాడుతూనుంటేవాడుతూవున్న అపభ్రంశబ్దాలకు తగినదివుదాహరణలు చూపించారు.

ఇంగ్లీషు ఉచ్చారణను బట్టి యిప్పుడు మనం సరియైన ఉచ్చారణ నాడుతూ పుల్లగూట

కతియవార్	కాఠియవాడ్
కృపాలిని	కృపలానీ
సుక్కూర్	సక్కర్
బొంబాయి	బాంబై
ఘర్‌వాల్	గఢ్‌వాల్
రామఘర్	రామ్‌గఢ్
అలీఘర్	అలీగఢ్
ఆసీ	ఆణే
పనగ్కార్	పావర్కార్
గూర్‌గాన్	గుడిగాన్
లక్నో	లఖ్‌నవ్
ఢాకా	ఢాకా
మున్సూరీ	మన్‌సూర్

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 3:

పేడుపెవగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) ప్రాత్తరకం పెషినోవస్సు కిలో అకీసువెం 68-3-0; 69-4-0 పేడుపెవగబూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలంది) 1 కి పెద్దరకం 155-0-0 ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సులో వగా 160-0-0 పెంకాయమూనె 38 పౌనుగలడబ్బా 1 కి 17-4-9 కొప్పరి కాయడా (ఏలేశ్వరం రకం) 1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలంది 11 వ రకం 204 0 0

నత్కెర: కాపూరు 45-12-9. 48-14-3. గంగాలు. వెండి: నవరసు 1 కి (నిల్లరధర) 51-12 0 పెద్దబంగారు తులం 71-14-0; కిమవెండి తులం 100 కి (రెడి) 135-0-0; కుంపెండి 1 కి 1-6 0.

సేల్స్‌టాక్సు, ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 2:

న్యూయార్కు ప్రత్తి: జూలై 20.92/20.93 అక్టోబరు 20 29/20.29; డిసెంబరు 20 02 20 03 జనవరి 19.96/19.96 మార్చి 19.79/19 79 మే 19.58/19 58 మిడ్లింగ్ రూపాయి 21 86

జూలై	(నిల్వధర)	20 99
	(కర్నాధర)	20 87

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20 99
నిన్న	"	20 99
నేటి ముగింపు వెల		20 92
నిన్న	"	20 96

త్వరలో వెలువడనున్నది.

ఆంధ్రపత్రిక

తారణ సంవత్సరాది సంచిక

వివిధ విషయాలపైన విశిష్టవ్యాసాలు
కళాఖండము లనదగిన కవ్వని త్రివర్ణ చిత్రాలు
ముద్దులొలుకు ముఖపత్ర చిత్రము
అంద చందములతో కూడిన కార్డు

[కొంతమంది వ్యాసకర్తలు]

శ్రీయుత శొంఠి రామమూర్తిగారు
,, మామిడిపూడి వెంకటరంగయ్యగారు
,, కోటంరాజు రామారావుగారు
,, దిగవల్లి శివరావుగారు
,, పున్నవ లక్ష్మీనారాయణగారు
,, వేలూరి శివరామశాస్త్రిగారు
,, అడిదము రామారావుగారు
,, కూర్మా వేణుగోపాలస్వామిగారు
,, భమిడిపాటి కామేశ్వరరావుగారు
,, విస్సా అప్పారావుగారు
,, చెల్లపిల్ల వెంకటశాస్త్రిగారు
,, పరవస్తు వెంకట రామానుజస్వామిగారు

వెల రెండురూపాయలు. పోస్టేజి ప్రత్యేకము.

ఆంధ్ర పత్రిక: తపాలా పెట్టె 212, మద్రాసు.

కేసరిసుందరం లిమిటెడ్, రాయపేట, మద్రాసు.

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మణ్యా! ఎప్పుడు లేని కళ నీకు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటట్లా అని.
లక్ష్మమ్మ:—భాగ్యా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారికొట్లో కలర్‌కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత ఆ॥!
సరస్వతి:—ఆ అడుమ నాకుకూడ చెప్పరూ కొప్పించుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

జీవిత బీమా కు
బాంబే మ్యూచుయల్
లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్
బాంబే మ్యూచుయల్ బిల్డింగ్స్
బొంబాయి
ఇండియాలో పురాతన బీమా సంస్థ
H 139 Tr.

చీఫ్ ఏజంట్లు: ఎస్. వీ. రామస్వామి అండ్ బ్రదర్సు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, సేలం.

శ్రీ గనోక్సోలే అన్నిరకాల దురదకును
అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును.
ఈ శ్వేత ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street G.T. Madras